
RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



విడుదల తేదీని ఖరారు చేసిన OG


WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, శనివారం 10-2 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 140 పేజీలు : 4 వెల : 5-00


# రాబోయే 14 నెలల్లో 30 ప్రయోగాలు చేయనున్నాం



## స్పేస్ రిఫార్మ్స్ ఇయర్‌గా 2024-25

### భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వెల్లడి

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): జర్నలిస్ట్ వార్తభారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్), ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్) ఆధ్వర్యంలో రాబోయే 14 నెలల్లో 30 ప్రయోగాలను నిర్వహించనున్నారు. 2024-25 ఆర్థిక ఏడాదిని గగన్‌యాన్ సంవత్సరంగా ప్రకటించి 7 గగన్‌యాన్ ప్రయోగాత్మక పరీక్షలను నిర్వహించేందుకు ప్రణాళిక రచించారు. అలాగే, స్కైరూట్ ఎయిరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన విక్రమ్-1టీబీడీ పేరుతో 4 ప్రయోగాలు, అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన అగ్నిబాన్-టీబీడీ పేరుతో 3 ప్రయోగాలు చేయనున్నారు. ఇస్రో పీఎస్ఎల్వీ సిరీస్‌లో 8 ప్రయోగాలు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటికే ఈ ఏడాది జనవరి 1న పీఎస్ఎల్వీ సీ57 ప్రయోగాన్ని పూర్తి చేశారు.

# ఓటుకు నోటు కేస్..

## రేవంత్‌కు సుప్రీం నోటీస్



### తెలంగాణలో నిష్పక్షపాత విచారణ జరిగే అవకాశం ఇక లేదు:పిటిషనర్లు

### నిందితుడే ఇప్పుడు ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా

### తనకు అనుకూలమైన అధికారులను నియమించుకోవచ్చు

- గతంలోనే పోలీస్ అధికారులను తీవ్రంగా బెదిరించారు
- తనపై 88 క్రిమినల్ కేసులున్నాయని ఆయనే ప్రకటించారు
- అందువల్ల కేసును భోపాల్ కోర్టుకు బదిలీ చేయండి
- సర్వోన్నత న్యాయస్థానంలో బీఆర్ఎస్ నేతల పిటిషన్
- 4 వారాల్లో కౌంటర్ వేయాలని ధర్మాసనం ఆదేశం

**ఢిల్లీ, ఫిబ్రవరి 9 జర్నలిస్ట్ వార్త** : ఓటుకు నోటు కేసులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. నిందితుడు ప్రస్తుతం సీఎంగా శక్తిమంతమైన పదవిలో ఉన్నందున విచారణను ప్రభావితం చేసే ప్రమాదం ఉన్నదని, అందువల్ల ఈ కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీచేయాలంటూ బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, కల్వకుంట్ల సంజయ్, మహమూద్ అలీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. 'నిందితుడిపై ఇప్పటికే 88 క్రిమినల్ కేసులున్నాయి. గతంలో ఆయన పోలీసులను తీవ్రంగా బెదిరించారు. ఆయనే ఇప్పుడు సీఎంగా ఉన్నారు. సీఎం చేతిలోనే హోంశాఖ కూడా ఉండటంతో తెలంగాణలో కేసు విచారణ సక్రమంగా జరిగే అవకాశం లేదు. కేసు విచారణలో భాగమైన ఏసీబీ, దీంతో నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని వ్యక్తిగత ప్రతివాదిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఉదయ్‌సింహా, సండ్రవెంకట వీరయ్య ఇతర ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

**కేసును ప్రభావితం చేసే స్థితిలో నిందితుడు**

2015లో టీడీపీలో ఉన్న రేవంత్‌రెడ్డి.. అప్పటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కొనుగోలు చేసేందుకు ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ పట్టుబడ్డారు. ఈ అంశంపై ఏసీబీ కేసు నమోదుచేసింది. కేసు హైదరాబాద్‌లో ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట పెండింగ్‌లో ఉన్నది. ప్రస్తుతం ప్రధాన నిందితుడు సీఎం అయినందున విచారణను ప్రభావితం చేసే ప్రమాదం ఉన్నదని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించేందుకు ఆస్కారం లేదని పిటిషనర్ల తరఫున న్యాయవాదులు సిద్ధార్థ దవే, శేషాద్రి నాయుడు వాదించారు. గతంలో ఇదే తరహా కేసుల్లో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు.

## ఎంపీలతో కలిసి పార్లమెంట్ క్యాంటీన్‌లో మోదీ లంచ్..



2లో

## శివబాలకృష్ణ నేరాంగీకార పత్రంలో సంచలన అంశాలు



2లో

## ఉక్రెయిన్‌ను చర్చలకు పిలవండి.. అమెరికాను కోరిన పుతిన్



2లో

# జీతాలు ఇచ్చామనడం అసత్యం



**హైదరాబాద్ జర్నలిస్ట్ వార్త**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం అసత్యం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పలు శాఖల్లో ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. ఇప్పటికీ కొన్ని శాఖల్లో జీతాలే పడలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతభత్యాలు ఇచ్చామని సీఎం చెప్పారు. అది సత్య దూరం. ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. కాంట్రాక్ట్ లెక్చరర్లకు రెండు నెలల జీతాలు రాలేదు. ఐకేపీ, బీవోఏలకు జీతాలు పడలేదు. విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్‌లో జీతాలు పడని పరిస్థితి. వీటిని సీఎం కరెక్షన్ చేసుకోవాలి.. ఒకటో తారీఖున కాదు.. ఆరేడు తారీఖు వరకు జీతాలు ఇచ్చారని హరీశ్‌రావు తెలిపాం. ఈ రాష్ట్రంలో జనవరి నెలలో ఆసరా పెన్షన్లు ఇవ్వలేదు. ఫిబ్రవరి ఒకటి, రెండో తారీఖు నుంచి పెన్షన్లు ఇవ్వడం స్టార్ట్ చేశారు. అది జనవరి నెలదా..? ఫిబ్రవరి నెలదా..? స్పష్టత ఇవ్వాలి. ఒకటో తారీఖు రోజునే పెన్షన్లు ఇచ్చామని గొప్పలు చెప్పి పప్పులో కాలేశారు. ఇది కరెక్షన్ చేసుకోవాలి అని హరీశ్‌రావు సూచించారు. రైతుబంధు విషయంలో అసత్యాలు మాట్లాడారు. తాము రూ. 7500 కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే.. దాదాపు రూ. 6 వేల కోట్ల మొదటి నెల రోజుల్లోనే ఇచ్చాం.

మిగిలి దాని విషయంలో ఆలస్యం జరిగి ఉండొచ్చు. మీ హయాంలో ఇవ్వాల్సింది ఇంకా చాలా ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలను

# కేసీఆర్ ప్రభుత్వం తాకట్టు పెట్టింది

- ఏపీ ప్రాజెక్టులు కడుతుంటే.. బీఆర్ఎస్ చేసిందేమిటి?
- శాసనసభలో సీఎం రేవంత్
- ఏపీ 12.5 టీఎంసీల నీళ్లు వాడుకునేందుకు వీలుగా ప్రాజెక్టులు కట్టింది
- తెలంగాణలో కనీసం 2 టీఎంసీలు వాడుకునే ప్రాజెక్టులు కూడా లేవు



**హైదరాబాద్:జర్నలిస్ట్ వార్త** కృష్ణా జలాలను ఏపీ తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వమే సహకరించిందని, కేంద్రం వద్ద ఈ దిశగా సానుకూలంగా సంతకాలు చేసింది కేసీఆర్ సర్కారే అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏపీ 12.5 టీఎంసీల నీళ్ళు వాడుకునేందుకు వీలుగా ప్రాజెక్టులు కడితే, తెలంగాణలో కనీసం రెండు టీఎంసీలు వాడుకునే ప్రాజెక్టులు కూడా లేవని విమర్శించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శుక్రవారం జరిగిన చర్చకు రేవంత్ బదులిచ్చారు.

**కాళేశ్వరంపై నివేదికలు సభలో పెడతాం**

'కాళేశ్వరం అవినీతిపై మాట్లాడితే, కృష్ణా ప్రాజెక్టులు అప్ప గించారంటున్నారు. రూ.80 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. కానీ లక్షా 47 వేల కోట్ల మేరకు అంచనాలు వచ్చాయని, రూ.97,500 కోట్లు ఇప్పటికే కాంట్రాక్టర్లకు ఇచ్చారని, ఇంకో రూ.10 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇంతాచేసి కాళేశ్వరం కింద 90 వేల ఎకరాలకు కూడా నీళ్ళు అందలేదన్నది వాస్తవం కాదా? దీనిపై విజిలెన్స్ నివేదికలు సభలో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నాం..'అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# మాల్దీవుల వ్యవహారం..
## బలగాల స్థానంలో సాంకేతిక సిబ్బంది!



దిల్లీ: మాల్దీవుల నుంచి భారత బలగాలు వెనక్కి వచ్చేయనున్న విషయం తెలిసిందే. వారి స్థానాన్ని సమర్థులైన సాంకేతిక సిబ్బంది తో భర్తీ చేయనున్నట్లు భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. బలగాల ఉపసంహరణ అంశంపై ఫిబ్రవరి 2న దిల్లీ వేదికగా ఇరుదేశాల మధ్య రెండో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. మే 10 నాటికి భారత్ తన సైనిక సిబ్బందిని రెండు దశల్లో భర్తీ చేస్తుందని మాల్దీవుల విదేశాంగశాఖ తెలిపింది. చైనాకు అనుకూల వ్యక్తిగా పేరున్న మహమ్మద్ ముయిజ్జు అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇరు దేశాల మధ్య దూరం పెరిగింది. తమ దేశంలోని మూడు వైమానిక స్థావరాల్లో ఒకదానిలో విధులు నిర్వర్తిస్తోన్న బలగాలు మార్చి 10లోగా, మిగతా రెండు స్థావరాల్లోని దళాలు మే 10నాటికి వైదొలుగుతాయని ముయిజ్జు ఇటీవల వెల్లడించారు. భారత్‌కు చెందిన 80 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం అక్కడ ఉంటోంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలు చూస్తోంది. మాల్దీవుల అభివృద్ధికి భారత్ నిబద్ధతతో కూడిన భాగస్వామిగా కొనసాగుతుందని జైస్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు. తాజా మధ్యంతర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆ దేశానికి ఆర్థిక సాయం కింద రూ.600 కోట్లు కేటాయించింది. క్రితం సంవత్సరంతో పోలిస్తే ఇది 50 శాతం ఎక్కువ. 2023 బడ్జెట్‌లో ఆ దేశ అభివృద్ధికి రూ.400 కోట్లు ఇవ్వాలని నిర్ణయించగా.. సవరించిన అంచనాల ప్రకారం రూ.770 కోట్లు ఖర్చు చేసింది. ఇరుదేశాలు కలిసి ముందుకెళ్లడంపై స్పష్టత వచ్చిన తర్వాత కొత్త కేటాయింపులను సవరించే అవకాశం ఉందని జైస్వాల్ చెప్పారు.

# ఉక్రెయిన్‌ను చర్చలకు పిలవండి..
## అమెరికాను కోరిన పుతిన్




వాషింగ్టన్: ఉక్రెయిన్‌ను చర్చలకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అమెరికాను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కోరారు. ఫాక్స్ న్యూస్ జర్నలిస్టు టక్కర్ కార్లసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వాల్ స్ట్రీట్ జర్నల్ రిపోర్టర్ ఇవాన్ గ్రెష్కోవిచ్‌ను అప్పగింతకు సంబంధించిన అంశంలోనూ చర్చకు తాము సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ తెలిపారు. ఆ రిపోర్టర్ దేశద్రోహానికి పాల్పడినట్లు రష్యా ఆరోపిస్తున్నది. అయితే అతన్ని వదిలేయాలంటే, జర్మనీలో ఉన్న తమ ఏజెంట్‌ను విడిపించాలని పుతిన్ అమెరికాను కోరారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమై రెండున్నరేళ్లు అవుతోంది. ఉక్రెయిన్‌లో ఉన్న రష్యన్ జాతీయుల్ని కాపాడుకునేందుకు యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. నాటోలో ఉక్రెయిన్ చేరకుండా ఉండేందుకు కూడా ఆ యుద్ధం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. తమతో చర్చలు నిర్వహించేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సుముఖంగా లేరని, ఆయన్ను చర్చలకు వచ్చేలా అమెరికా చర్యలు చేపట్టాలని పుతిన్ కోరారు. ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరాను నిలిపివేసి, ఆ దేశాన్ని చర్చల వైపు మళ్లించాలని తెలిపారు. తాము ఎప్పుడూ చర్చలను వ్యతిరేకించలేదన్నారు. ఉక్రెయిన్‌కు అండగా ఉంటూ రష్యా దెబ్బతీయాలనుకుంటున్న పశ్చిమ దేశాల ప్లాన్ ఎప్పటికీ వర్కౌట్ కాదన్నారు.

# ఎంపీలతో కలిసి పార్లమెంట్ క్యాంటీన్‌లో మోదీ లంచ్..




దిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థపై కేంద్రం విడుదల చేసిన శ్వేతపత్రంపై చర్చ నేపథ్యంలో పార్లమెంట్‌లో శుక్రవారం వాడివేడీగా చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఈ క్రమంలోనే పార్లమెంట్ ప్రాంగణంలో ఓ అనూహ్య దృశ్యం కన్పించింది. పార్టీలకు అతీతంగా కొంతమంది ఎంపీలతో కలిసి ప్రధాని మోదీ (
లో భోజనం చేసి అందర్నీ ఆశ్చర్యపర్చారు. భాజపాతో సహా పలు పార్టీలకు చెందిన ఎనిమిది మంది ఎంపీలను ప్రధాని నేడు లంచ్‌కు ఆహ్వానించారు. దీనిగురించి మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఎంపీలకు ప్రధాని నుంచి ఫోన్ వచ్చింది. 'పదండి.. ఈ రోజు మీకో పనిష్మెంట్ ఇస్తాను' అని మోదీ వారితో సరదాగా అన్నట్లు సమాచారం. అనంతరం ఎంపీలతో కలిసి ప్రధాని పార్లమెంట్ క్యాంటీన్‌కు వెళ్లారు. భాజపా ఎంపీలు హీనాగవిత్, ఎల్.మురుగన్, టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ ఎంపీ రితేశ్ పాండే తదితరులు ప్రధానితో కలిసి భోజనం చేశారు.

దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగిన ఈ లంచ్‌లో ప్రధాని మోదీ పలు విషయాలపై ముచ్చటించినట్లు తెలుస్తోంది. విదేశీ పర్యటనల విశేషాలు, వ్యక్తిగత విషయాల ను ఆయన పంచుకున్నట్లు సమాచారం.

తనతో పాటు ఆ ఎంపీల భోజనానికి అయిన ఖర్చును ప్రధానే చెల్లించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## టీఎస్ ఈసెట్, లాసెట్ షెడ్యూల్ విడుదల




హైదరాబాద్: తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈసెట్ లాసెట్ షెడ్యూల్‌ని విడుదల చేసింది. ఫిబ్రవరి 14న ఈసెట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు ప్రకటించింది. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 16 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. రూ.500 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 22 వరకు, రూ.1000 చెల్లిస్తే ఏప్రిల్ 28 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే1 నుంచి విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, 6న ఈసెట్ పరీక్ష నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈనెల 28న లాసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ 3న ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం పరీక్షలు నిర్వహిస్తారు.

# శివబాలకృష్ణ నేరాంగీకార పత్రంలో సంచలన అంశాలు



హైదరాబాద్: హెచ్‌ఎండీఏ మాజీ సంచాలకుడు శివబాలకృష్ణ నేరాంగీకార పత్రంలో సంచలన అంశాలు వెలుగుచూశాయి. ఏసీబీ అధికారుల విచారణ సందర్భంగా ఓ ఐఏఎస్ పేరును ప్రస్తావించారు. ఆ ఐఏఎస్ అధికారి.. బాలకృష్ణ ద్వారా తనకు కావాల్సిన భవనాలకు అనుమతులు జారీ చేయించుకున్నారు. నార్సింగిలోని వివాదాస్పద భూమికి సంబంధించి శివబాలకృష్ణ అడ్డగోలుగా అనుమతులు ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాలతోనే భూమికి క్లియరెన్స్ ఇచ్చారు. నార్సింగిలోని ఓ ప్రాజెక్టు అనుమతి కోసం ఐఏఎస్ ఏకంగా రూ.10కోట్లు డిమాండ్ చేయగా.. స్థిరాస్తి వ్యాపారి ఆ మొత్తంలో మొదటగా రూ.కోటి చెల్లించారు. గత డిసెంబరులో బాలకృష్ణ ద్వారా అధికారికి కోటి రూపాయలు చేరాయని నేరాంగీకార పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయాలపై ఏసీబీ అధికారులు మరింతలోతుగా దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించారు.

# బైడెన్ జ్ఞాపకశక్తికి నిర్ఘాంతపోయిన అమెరికా..!



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తిని లైవ్‌లో చూసి అమెరికన్లు అవాక్కయ్యారు. మెక్సికో సరిహద్దుల్లో గాజా ఉందంటూ ఓ ప్రెస్‌మీట్‌లో వ్యాఖ్యానించడంతో బిత్తరపోవడం విలేకర్ల వంతైంది. తన జ్ఞాపకశక్తి అద్భుతంగా ఉందని స్వీయ ధ్రువీకరణ ఇచ్చుకున్న కొద్దిసేపటికే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. అమెరికా రహస్య పత్రాలను జోబైడెన్ తన సొంత ఇంట్లో పెట్టుకోవడంపై స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ నివేదిక ఇచ్చారు. దీనిలో ఆయన జ్ఞాపకశక్తిపై సందేహాలు వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో 'జ్ఞాపకశక్తి తక్కువ ఉన్న వృద్ధుడు' అని అభివర్ణించారు. ఈ విషయం తెలుసుకొన్న బైడెన్ విలేకర్ల సమావేశంలో మండిపడ్డారు. "నాకన్నీ భేషుగ్గా గుర్తుంటాయి. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఎన్ని పనులు చేశానో చూడండి" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో గాజాకు మానవీయ సాయం పంపడంపై బైడెన్‌ను విలేకర్లు ప్రశ్నించారు. అప్పుడాయన సమాధానం చెబుతూ.. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసిని మెక్సికో ప్రెసిడెంట్‌గా పేర్కొన్నారు. "మీకు ముందే తెలుసు. మెక్సికో అధ్యక్షుడు ఎల్ సిసి సరిహద్దులు తెరిచి (గాజా సరిహద్దులు) మానవీయ సాయం పంపేందుకు ఇష్టపడలేదు. నేను ఆయనతో మాట్లాడి గేట్లు తెరిపించాను" అని చెప్పారు. దీంతో ఆయన ఏం మాట్లాడారో అర్థం కాక బుర్రగోక్కోవడం విలేకర్ల వంతైంది. ఆ తర్వాత అధ్యక్ష బృందం ఆ తప్పును సరిదిద్దింది. బైడెన్‌కు ఆ విషయాలూ గుర్తులేవు.. కీలక నివేదికలో సంచలన ఆరోపణలు! అసలే ఎన్నికల ప్రచారంలో దూకుడుగా ఉన్న రిపబ్లికన్ల చేతికి ఈ వీడియో క్లిప్ చేరింది. దీనిని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేసి.. 'బలహీనం, బాధాకరం', 'ఇక్కడ చూసేందుకు ఏమీలేదు' అంటూ ట్రంప్ సలహాదారులు క్రిస్ లాసివిట, జేసన్ మిల్లర్లు కామెంట్లు చేశారు. బైడెన్ వృద్ధాప్యాన్ని తమ ప్రధాన ఎన్నికల అస్త్రంగా ప్రత్యర్థులు వాడుకుంటున్న విషయం తెలిసిందే. గతంలో వేదికలపై ఉపన్యాసం ముగిసిన తర్వాత జోబైడెన్ గాల్లో షేక్‌హ్యాండ్ ఇవ్వడం, హగ్ చేసుకోవడం వంటి ఘటనలు వైరల్‌గా మారాయి. ఇటీవల ఆయన ఓ వేదికపై మాట్లాడిన తర్వాత ఇలాంటిది ఏదో జరుగుతుందని ఊహించిన జిల్ బైడెన్.. ఆయన్ను చేయి పట్టుకొని తీసుకెళ్లారు.

# 'అది నా స్వభావం.. క్షమించండి'
## వీడ్కోలు ప్రసంగంలో జయాబచ్చన్



దిల్లీ: 'మేం స్కూలు పిల్లలం కాదు కదా' అంటూ రాజ్యసభలో ఎంపీ జయాబచ్చన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

దీనిపై ఆమె తాజాగా క్షమాపణలు తెలియజేశారు. ఎవరినీ బాధించడం తన ఉద్దేశం కాదని వీడ్కోలు ప్రసంగం లో వెల్లడించారు. 'ఎందుకు మీకు అంత కోపం అని అడుగుతుంటారు. అది నా స్వభావం. దానిని నేను మార్చుకోలేను. నాకు నచ్చని విషయం జరిగితే.. ఎక్కువసేపు సహనంతో ఉండలేను. మీలో ఎవరితోనైనా అనుచితంగా ప్రవర్తించి ఉంటే.. క్షమించండి' అని ఉద్వేగంగా మాట్లాడారు. ఈ సందర్భంగా త్వరలో పదవీవిరమణ పొందనున్న సభ్యులను ఉద్దేశించి ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మాట్లాడారు. వారు అందించిన సేవలను కొనియాడారు.


జయాబచ్చన్ %జం% ధన్‌ఖడ్ .. రాజ్యసభలో గరం గరంరెండురోజుల క్రితం రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో గందరగోళం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో జయ మాట్లాడుతుండగా ధన్‌ఖడ్ కలగజేసుకొని..'మీరు సీనియర్ సభ్యులు. ఇక్కడి పరిస్థితులను అర్థం చేసుకోవాలి' అని అన్నారు. 'మీరు, డిప్యూటీ ఛైర్మన్ కూర్చోమని చెబితే కచ్చితంగా, ఎంతో వినమ్రతతో పాటిస్తాం. అంతేగానీ, ఎవరో చెబితే చేతులు ముడుచుకుని కూర్చోవాల్సిన అవసరం మాకు లేదు. ఏ హక్కుతో అధికార పార్టీ సభ్యులు మమ్మల్ని కూర్చోమని చెబుతున్నారు. ఇప్పుడు ఈ ప్రశ్న వద్దు.. తర్వాత దీనికి సమాధానం చెప్పిస్తామంటే అర్థం చేసుకోలేని స్థితిలో ఇక్కడెవరూ లేరు. మేం స్కూలు పిల్లలం కాదు కదా. మాక్కూడా కాస్త గౌరవం ఇవ్వండి' అంటూ ఘాటుగానే సమాధానం ఇచ్చారు.

# పాక్ లో ఓట్ల లెక్కింపు

ప్రధాని కావాలంటే ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలవాలి..?
ఖైబర్ పఖ్తుంఖ్వా లో పేలుళ్లు నలుగురు పోలీసులు మృతి

ఇస్లామాబాద్: పాకిస్తాన్ లో పార్లమెంటు ఎన్నికలు హింసాత్మక ఘటనల మధ్య గురువారం ముగిశాయి. వరుసగా టెర్రరిస్టు దాడులు చోటు చేసుకుంటుండటంతో వాటిని అడ్డుకోవడానికి ప్రభుత్వం మొబైల్, ఇంటర్నెట్ సర్వీసులపై నిషేధం విధించింది. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం దేశవ్యాప్తంగా సెలవు ప్రకటించింది. గట్టి భద్రత మధ్య ఉదయం 8కి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 వరకు కొనసాగింది. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రావిన్స్ లలో చలి గాలుల కారణంగా ప్రజలు ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. గురువారం రాత్రి నుంచే ఫలితాల వెల్లడి షురూ కానుంది. ఇండియన్ కంపెనీకి ఎయిర్‌బస్ విమానాల డోర్ల తయారీ కాంట్రాక్ట్ఫలితాలు ఎప్పుడు, సర్వేలు ఏం చెబుతున్నాయ్..! శుక్రవారం నాటికి పూర్తిస్థాయిలో ఫలితాలు అందుబాటులో ఉంటాయి.

# మస్క్ సంచలన ప్రకటన..
## ఇలాగైతే టెలికాం కంపెనీలకు చుక్కలే..



ఎక్స్‌ను (ట్విట్టర్) చేజిక్కించుకున్న నాటి నుంచీ మస్క్ ఈ మైక్రో బ్లాగింగ్ వేదికను సమూలంగా మార్చే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. అన్ని అవసరాలకు అనుకూలంగా ఎక్స్‌ను రూపొందించాలన్నదే మస్క్ లక్ష్యం. ఇందులో భాగంగా తొలుత సంస్థ బ్రాండింగ్‌లో భారీ మార్పులు చేశారు. లోగో, పేరుల్లో తన అభిరుచిని ప్రతిఫలించేలా రూపకల్పన చేశారు. ఆడియో, వీడియో కాల్స్‌కు కూడా జనాలు ఎక్స్‌నే వినియోగించాలనుకుంటున్న మస్క్ ఈ దిశగా యాప్‌లో మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో మస్క్ (%జుశ్రీశీఅ ఎబంఎ ఖశ్రీశ్రీ ఱఅ శీఅవ ఖజూజూ%) తాజాగా మరో సంచలన ప్రకటన చేశారు. తాను త్వరలో తన ఫోన్ నెంబర్‌ను పక్కన పెట్టేస్తానని, ఆడియో, వీడియో కాల్స్‌కు ట్విట్టర్‌నే వాడతానంటూ తాజాగా చేసిన ట్వీట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది."మరి కొన్ని నెలల్లో నేను నా ఫోన్ నెంబర్‌ను పక్కన పెట్టేస్తా. టెక్ట్స్ మెసేజీలతో పాటు ఆడియో వీడియో కాల్స్‌కు ఎక్స్‌నే వాడతా" అని ఆయన పోస్ట్ పెట్టారు. తద్వారా ఎక్స్‌ను ఆల్ ఇన్ వన్ యాప్‌గా మార్చాలన్న తన ఆలోచనను విస్పష్టంగా ప్రకటించారు. కేవలం మెసేజీలు, కాల్స్ మాత్రమే కాకుండా, సోషల్ మీడియా నెట్వర్కింగ్, చెల్లింపులకు కూడా ఉపయోగపడేలా ఎక్స్‌ను మస్క్ తీర్చిదిద్దుతున్నారు.

ఇందుకు సంబంధించిన ఫీచర్ల గురించి మస్క్ గత ఆగస్టులోనే హింట్ ఇచ్చారు. ఫోన్‌నెంబర్ అవసరం లేకుండానే ఎక్స్‌లో ఫీచర్లు వాడుకునే సౌలభ్యం వినియోగదారులకు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మస్క్ తాజా ట్వీట్ వైరల్‌గా మారింది. ఏకంగా టెలికాం కంపెనీలకు మస్క్ ఫిట్టింగ్ పెట్టారంటూ నెటిజన్లు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు.

# సుశ్రుత దేవర్సుల సమాధి స్థలాన్ని స్మారక స్మృతి వనంగా ప్రకటించాలి

కుల దురహంకార హత్యలకు బలైన సుశ్రుత దేవర్సుల 5వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో సమాధులకు నివాళులు అర్పించారు. ఈ సభకు రాష్ట్ర అధ్యక్షులు గురుమిళ్ళ రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వీసీకే పార్టీ అధ్యక్షులు జీలకర్ర శ్రీనివాస్, ముఖ్య వక్తగా బందారి లక్ష్మయ్య , సావిత్రిబాయి పూలే మహిళా సంఘం అధ్యక్షులు గన్నారపు సరోజన తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబ గుర్తింపు కాదు కుల గుర్తింపుతోనే ఈ హత్య జరిగిందన్నారు. ఈ హత్యకు వ్యతిరేకంగా ప్రజా న్యాయ పోరాటం చేసి గెలిచిన బాధితులకు అండగా ఉన్న వారికి అభినందనలు తెలిపారు. బందారి లక్ష్మయ్య మాట్లాడుతూ ఆస్తిని వ్యవస్థీకృతం చేస్తూ, కుల అహంకారంతోనే కుల దురహంకార హత్యలు జరుగుతున్నాయని అన్నారు. సరోజన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వందకు పైగా కుల దురహంకార హత్యలు జరుగుతే ఒక్క కేసులో కూడా నేర, న్యాయ విచారణ సరిగ్గా జరుపక పోవడంతోనే ఈ హత్యలు జరిగాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమైన కుల దురాహంకార హత్యలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గుమ్మడి రాజుల సాంబన్న మాట్లాడుతూ ఈ హత్యలకు వ్యతిరేకంగా మహోత్తర ప్రజాపోరాటం జరిగిందన్నారు. జే చక్రవర్తి మాట్లాడుతూ కులాంతర ప్రేమ వివాహితులకు రక్షణ చట్టం చేయాలని తెలిపారు. వక్తలు నిందితులు మాచర్ల రమేష్ కు ఎల్బీనగర్ ఎస్సీ, ఎస్టీ కోర్టులో ఆగస్టు 4, 2023న యావ జీవ కారాగార శిక్షలు పడ్డాయి. మిగతా నిందితులకు కూడా శిక్షలు వేయాలని హైకోర్టులో అప్పీలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న యువతీ యువకులను పరువు పేరుతో హత్యలు చేయడము ఒక ట్రెండుగా మారిపోయిందన్నారు. కన్న కూతురు సొంత అల్లుళ్లను తమ బంధువులే నరికి చంపడం దానికి పరువు అని



పేరు పెట్టడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో పరువు పేరుతో 100 పైగా హత్యలు జరిగాయన్నారు. వీటిలో నేర విచారణ, న్యాయవిచారణ పూర్తయి శిక్ష పడింది. ఒకటి సుశృత-దేవర్సుల కేసు, రెండు నాగరాజు కేసులు మాత్రమే అన్నారు. ఇంకా ప్రణయ్ కేసులో హేమంత్ కేసులో ఇంకా చాలా కేసులలో నిందితులకు శిక్ష పడలేదన్నారు. అందుకు నేర, న్యాయ విచారణ సరైన పద్ధతిలో పోలీసులు జరపడం లేదన్నారు. వేగవంతం చేయడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కులాంతర వివాహితులను రక్షించడానికి ప్రొటెక్షన్ సెల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వారి కోసం ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా కులాంతర వివాహితులకు రక్షణ చట్టం ఏర్పాటు చేస్తేనే ఈ హత్యల పరంపర ఆగుతాయని అభిప్రాయపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైన పై విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. స్మారక స్మృతి వనం విషయంలో సభ అనంతరం పాలకుర్తి ఎమ్మార్వో ను కలిసి గత ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని స్మృతి వనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వర్ధంతిలో సభలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బందారి లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు గురుమిళ్ల రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన, బహుజన కులాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబన్న, చేరిపల్లి అశోక్, సుశ్రుత దేవర్సుల తల్లి కందిక కోమలమ్మ, తమ్ముడు సుచరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరపాగ సైదమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చైతన్య భారతి, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మోహనకృష్ణ, తంపుల మొగిలి, చైతన్య భారతి అరుణ్, విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరిపల్లి ఆనంద్, ఇజ్జగిరి శ్రీనివాస్ న్యాయవాది తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మస్జిద్ ఎ నూర్ నూతన కమిటీ ఎన్నిక



రాయపర్తి, ఫిబ్రవరి 9(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని మస్జిద్ ఎ నూర్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో కమిటీ గౌరవ అధ్యక్షులు ఎండి అబ్దుల్ రేహమాన్, మాజీ అధ్యక్షులు లాయక్ ఆలీ, మజీద్ కమిటీ సభ్యులు రహీమ్ ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ఎండి హుస్సేన్ పాషా, ఉపాధ్యక్షునిగా ఎండి ఇక్బాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకునారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. మస్జిద్ అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారు. ఎన్నికలలో రాయపర్తి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, మాజీ ఉప సర్పంచ్ ఎండి మహమూద్, గ్రామ మైనారిటీ అధ్యక్షులు ఎండి ఫిరోజ్, మండల యూత్ నాయకులు ఎండి రియాజ్, ఫిరోజ్, రఫీ, షకీల్, సాజిత్, అక్బర్, అజహర్, రజాక్, యూసుఫ్, షరీఫ్, వసీం, రఫీ, షకీల్, మతిన్, ఆఫ్రోజ్, జావేద్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు కాదు

**- మాజీ గ్రామ సర్పంచ్ బోల్లేబోయిన కిషోర్ యాదవ్**



సంగెం, ఫిబ్రవరి 9(జర్నలిస్ట్ వార్త): సంగెం మండలం ఆశాలపల్లి గ్రామ మాజీ గ్రామ సర్పంచ్ బోల్లేబోయిన కిషోర్ యాదవ్ పదవీ విరమణ చేసిన సందర్భంగా వారితో పాటు వార్డు సభ్యులను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సీసీ రోడ్లు ఇలా అనేక అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసిన ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్ అన్నారు. ఆయన మరింతకాలం ప్రజాసేవలో ఇలాగే కొనసాగుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో ప్రత్యేక అధికారి కొమురయ్య, కార్యదర్శి కిరణ్, గ్రామ యువకులు తోట ప్రభాకర్, బొల్ల పరుశరామ్, దండు నాగరాజు, దండు సాయి, దండు ప్రశాంత్, ప్రవీణ్ రాజశేఖర్, దొంగల భరత్, బోల్లేబోయిన యశ్వంత్, ఉదయ్, పవన్, దినేష్, మైల రాజు, రంజిత్, మహేష్, స్వామి, దేవేందర్, రాంబాబు, సతీష్ గ్రామస్థులు కొంతం, దశరథం, న్యాల మల్లయ్య, రాములు దోబిల రమేష్, కుమారస్వామి, సంతోష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరంలో దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు



వర్ధన్నపేట, ఫిబ్రవరి 9(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం సదరం క్యాంపు నిర్వహించారు. ఈ సదరం శిబిరానికి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు పాల్గొన్నారని సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి తెలిపారు. 160 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ 135 మంది మాత్రమే పాల్గొని నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను డిఆర్డిఎ పెన్షన్ విభాగం అధికారులు అందజేస్తా రని పేర్కొన్నారు. ఈ సదరం శిబిరంలో డాక్టర్లు, డి.ఆర్.డి.ఏ. సదరం విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం

**- నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి**



పాలకుర్తి, ఫిబ్రవరి 9(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి నేతలతో శుక్రవారం నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం అంటే రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నియోజకవర్గం అన్నారు. రాజకీయాల్లో ఇదొక అద్భుతమైన అనుభూతి అన్నారు. ఊహించలేని విధంగా పాలకుర్తి నియోజ కవర్గంలో ప్రజలు రాజకి యాల కు అతీతంగా సరైన తీర్పుని చ్చారు. అసెంబ్లీ ఎన్నికల విజయం నియోజకవర్గ ప్రజలకే అంకితం అన్నారు. నాయకులు, కార్యకర్తలు మరోసారి కష్టపడాల్సిన సమయమొ చ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని కోరారు. మండల ప్రజలు ఎన్నికల్లో ఏడూ వేల పై చిలుకు మెజారిటీ అందించారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మెజారిటీ అందించిన విధంగా పార్లమెంట్ ఎన్నిక్లల్లో వాటిని రేటింపు చెయ్యాల న్నారు. పాలకుర్తి మండలాన్ని అభివృద్ధి చేస్తాం, నియోజకవర్గ ఇంటి పేరు పాలకుర్తి ఆ పేరు కాపాడాలన్నారు. అందరూ కష్టపడి పని చేయాలి, కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కపడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు కుమార స్వామి, చక్రాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాఘవరావు, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్, యకసోమయ్యా, కృష్ణమూర్తి, భార్గవ్, మండల పార్టీ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా సమ్మక్క-సారలమ్మలకు 'బంగారం'

**సదుపాయాన్ని ప్రారంభించిన రేవంత్**

హైదరాబాద్: మేడారం సమ్మక్క-సారలమ్మలకు ఆన్‌లైన్ ద్వారా నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం.. అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాలులో ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం తన మనవడు రియాన్‌ష్ పేరిట నిలువెత్తు బంగారాన్ని ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. అలాగే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఈ సందర్భంగా తన మనవరాలి నిలువెత్తు బంగారాన్ని ఆన్‌లైన్ ద్వారా అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. మేడారంలో ప్లాస్టిక్ వినియోగం నిషేధిస్తూ పోస్టర్‌మేడారం మహాజాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని



నిషేధిస్తూ, జాతరను పరిశుభ్రంగా జరుపుకోవాలని భక్తులను కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఓ పోస్టర్‌ను ఆవిష్కరించారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క పాల్గొన్నారు.

## సీఎం వచ్చి క్షమాపణ చెప్పాల్సిందే...

- మండలిలో బీఆర్ఎస్ సభ్యుల పట్టు
- సీఎం వచ్చి క్షమాపణ చెప్పాల్సిందే... మండలిలో బీఆర్ఎస్ సభ్యుల పట్టు
- సభ్యులపైన ఓ న్యూస్ చానల్‌లో రేవంత్ వాఖ్యలపై దుమారం
- చైర్మన్ పోడియం ముందు బైఠాయించి నిరసనలు
- ఐదుసార్లు వాయిదా పడ్డ పెద్దల సభ



హైదరాబాద్: బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం ప్రారంభమైన శాసనమండలి తొలిరోజు రసాభాసగా మారింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరగకుండానే ముగిసింది. శాసనమండలి సభ్యులపైన ఓ టీవీలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి హౌజ్‌లోకి వచ్చి సభ్యులకు క్షమాపణ చేప్పేవరకు సభను ముందుకు సాగనివ్వమని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో శుక్రవారం నాటి సెషన్ ఐదుసార్లు వాయిదా పడింది. అయినప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు వెనక్కు తగ్గకపోవడంతో సభ ను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. దీంతో గవర్నర్ ప్రసంగం నేపథ్యంలో ధన్యవాద తీర్మానంపై చర్చ కు అవకాశం లేకుండా పోయింది. శనివారం బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉండటంతో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఉంటుందా? లేదా? చూడాలి.

### సభ ప్రారంభంలోనే గందరగోళం

ఉదయం సభ ప్రారంభం కాగా... చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముందుగా సభలోకి కొత్తగా వచ్చిన ఇద్దరు సభ్యులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్‌కు స్వాగతం పలికారు. అనంతరం బడ్జెట్ సమావేశాలనుద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేసిన ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి అవకాశం కల్పించారు. ఇంతలో బీఆర్ఎస్ సభ్యులు భానుప్రసాద్ మాట్లాడుతూ ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శాసనమండలి సభ్యులపైన సీఎం రేవంత్‌రెడ్డి దారుణ వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సీఎం హౌజ్‌లోకి వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు సైతం గొంతు కలపడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కలగజేసుకుంటూ సీఎం వాఖ్యల అంశాన్ని ప్రివిలేజ్ కమిటీ పరిశీలనకు పంపామనీ, సభ్యులు ఈ అంశంపై నోటీసు ఇస్తే చర్చకు అవకాశం కల్పిస్తానన్నారు.

# ఈ ఫుడ్ కాంబినేషన్స్‌తో ఆరోగ్య ప్రయోజనాలు సొంతం

కలిసి ఉంటే కలదు సుఖం అని మనం తరచూ వింటూ ఉంటాం. అయితే జీవితంలో పలు విషయాలకు దీన్ని అన్వయించుకోవచ్చు. ఇక ఫుడ్ విషయంలోనూ నిర్దిష్ట ఆహార పదార్థాలను కలపడం ద్వారా పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు.


కొన్ని ఆహార పదార్థాల కలయికతో అవి సూపర్ ఫుడ్స్‌గా మారతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

వాటిని వండే తీరు, వాటిలో కలిపే పదార్థాలు అదనంగా జోడించే పదార్థాలు వాటి రుచిని పెంచడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తాయని డైటీషియన్లు సూచిస్తున్నారు. ఇలా ప్రయత్నించడం ద్వారా సాధారణ ఆహార పదార్థాలను సూపర్ ఫుడ్స్‌గా ట్రాన్స్‌ఫాం చేయవచ్చు. మనం తీసుకునే ఆహారపదార్థాల నుంచి మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలను ఆశించకుండా ఉండలేం.

బ్రేక్‌ఫాస్ట్‌గా పలువురు తీసుకునే పోహ తేలికపాటి ఆహారంగా అందరూ ఇష్టపడుతుంటారు. పోహలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అయితే ఈ పోహలో కొద్దిగా నిమ్మరసం జోడించి తీసుకుంటే ఇందులో ఉండే విటమిన్ సీ శరీరం ఐరన్‌ను మెరుగ్గా సంగ్రహించేలా చేసి సూపర్ ఫుడ్ కాంబినేషన్‌గా మారుతుంది. ఇక ఎలాంటి ఆహార పదార్థాలను మిక్స్ చేయడం ద్వారా అవి సూపర్ ఫుడ్స్‌గా మనకు మేలు చేస్తాయనే వివరాలను న్యూట్రిషనిస్ట్ శ్వేత జే పంచల్ ఇన్‌స్టాగ్రాం పోస్ట్‌లో వివరించారు.



# మెగ్నీషియం లోపిస్తే.. ఇన్ని సమస్యలా?



శరీరంలో సూక్ష్మ పోషకాల పనితీరు ఎంతో ముఖ్యం. ఐరన్, కాల్షియం, పొటాషియం, మాంగనీస్, మెగ్నీషియం.. ఇవన్నీ కూడా సూక్ష్మ పోషకాల జాబితాలోకి వస్తాయి. వీటిలో ఏది లోపించిన శరీరంలో ఆరోగ్య సమస్యలు తలెత్తూ ఉంటాయి.

అందులో భాగంగానే శరీరంలో ఎంతో ముఖ్యమైన ఖనిజం మెగ్నీషియం లోపిస్తే ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుందాం !

మెగ్నీషియం కండరాల పని తీరులో ఎంతో ముఖ్యమైనది. ఇది లోపిస్తే నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తద్వారా కండరాల్లో తిమ్మిర్లు, కాళ్ళు చేతులు లాగినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇంకా మెగ్నీషియం లోపించిన వారిలో తరచూ వికారంగా అనిపిస్తూ ఉంటుంది. తద్వారా ఆహారం తినడానికి ఇష్టపడరు. మైకం కమ్మినట్లు ఉండడం, ఏ పని చేయలేకపోవడం, నీరసం, వంటి లక్షణాలు కూడా మెగ్నీషియం లోపాలే. ఇంకా ఇవే కాకుండా హృదయ స్పందనల్లో కూడా హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. తద్వారా హార్ట్ బీట్ పెరగడం, కొన్ని సందర్భాల్లో హైబీపీ తలెత్తడం వంటి సమస్యలు కూడా ఏర్పడతాయి. ఇంకా తరచూ కళ్ళల్లో నీళ్ళు కారడం, కళ్ళు మంటగా అనిపించడం, ఎర్రబడడం కూడా మెగ్నీషియం యొక్క లోపాలే.
.
కాబట్టి మెగ్నీషియం యొక్క లోపాన్ని అధిగమించేందుకు తినే ఆహారం విషయంలో శ్రద్ధ చూపించాలని చెబుతున్నారు ఆహార నిపుణులు. ముఖ్యంగా మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను ఆహార డైట్ లో చేర్చుకోవడం ఎంతో మేలట. అవకాడో, అరటి పండ్లు, దానిమ్మ, సీతాఫలం వంటి వాటిలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. కాబట్టి మెగ్నీషియం లోపించిన వారు వీటిని ఎక్కువగా తినాలి . అలాగే ఆకు కూరలు, కూరగాయలు కూడా ఆహార డైట్ లో భాగం చేసుకోవాలి. డార్క్ చాక్లెట్, ఓట్స్, ఖర్జూరాలలో కూడా మెగ్నీషియం అధికంగా లభిస్తుంది. కాబట్టి వీటన్నిటిని ఆయా సందర్భాల్లో తింటూ ఉండాలి. ఇంకా వైద్యుల సూచనల మేరకు సరైన మెడిసిన్ కూడా తీసుకోవాలి. తద్వారా మెగ్నీషియం లోపాన్ని అధిగమించవచ్చు.



# బ్యూటీ పార్లర్ కి వెళ్లకుండా ఇంటిలో ఇలా చేస్తే ముఖం తెల్లగా అందంగా మెరిసిపోవటం ఖాయం

వాతావరణ కాలుష్యం కారణంగా ముఖం మీద మురికి,మృతకణాలు పేరుకుపోతాయి. దాంతో ముఖం నల్లగా,నిస్తేజంగా మారిపోయి కాంతివిహీనంగా కనపడుతుంది.
అలాంటి సమయంలో ఇప్పుడు చెప్పబోయే చిట్కాను ఫాలో అయితే ముఖం తెల్లగా,కాంతివంతంగా కనపడుతుంది. ఈ చిట్కా కోసం మూడు ఇంగ్రిడియన్స్ ని ఉపయోగిస్తున్నాం. ఇవి మనకు ఇంటిలో సులభంగా అందుబాటులో ఉండేవే.మొదటి ఇంగ్రిడియన్ గోధుమపిండి
గోధుమపిండిలో ఉండే బ్లీచింగ్ గుణాలు,పోషకాలు చర్మాన్ని సహజంగా బ్లీచ్ చేయటంలో సహాయపడతాయి. ఇది ముఖం మీద నలుపును,మృత కణాలను తొలగించి ముఖం తెల్లగా,కాంతివంతంగా ఉండేలా చేస్తుంది.
రెండో ఇంగ్రిడియన్ పెరుగు
పెరుగు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచటంలో సహాయపడుతుంది.పెరుగులో ఉండే లాక్టిక్ ఆమ్లం ముఖం మీద పేరుకుపోయిన మృతకణాలను, నలుపును తొలగించి ముఖాన్ని కాంతివంతంగా చేస్తుంది.మూడో ఇంగ్రిడియన్ నిమ్మకాయ
నిమ్మరసాన్ని ముఖానికి రాస్తే నలుపు, డల్ నెస్ తొలగిపోయి కాంతివంతంగా మారుతుంది.నిమ్మరసంలో ఉండే విటమిన్ సి,సిట్రిక్ ఆమ్లంముఖాన్ని తెల్లగా మారుస్తాయి.

ఇప్పుడు ప్యాక్ ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం. ఒక బౌల్ తీసుకోని దానిలో ఒక స్పూన్ గోధుమపిండి, ఒక స్పూన్ పెరుగు, ఒక స్పూన్ నిమ్మరసం వేసి మూడు ఇంగ్రిడియన్స్ బాగా కలిసేలా కలపాలి. మూడు ఇంగ్రిడియన్స్ బాగా కలిసిపోయాయి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. ముఖానికి రాసే ముందు ముఖాన్ని గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

ముఖానికి ప్యాక్ వేశాక రెండు నిమిషాల పాటు సున్నితంగా మసాజ్ చేయాలి. ప్యాక్ ఆరాక సాదారణమైన నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ ని ముఖం నిస్తేజంగా కనిపించినప్పుడు లేదా బయటకు వెళ్ళే ముందు వేసుకుంటే ముఖం తాజాగా,కాంతివంతంగా కనపడుతుంది. ముఖం మీద పెరుకుపోయిన మృతకణాలు,నలుపు తొలగిపోతాయి.
చూసారుగా ఫ్రెండ్స్ మీరు కూడా ట్రై చేయండి. పార్టీ లేదా ఫంక్షన్ వెళ్ళేటనికి అరగంట ముందు ఈ ప్యాక్ వేసుకుంటే బ్యూటీ పార్లర్ తో పనిలేకుండా ముఖం తెల్లగా,కాంతివంతంగా మెరిసిపోతుంది.

# చెవిని శుభ్రంగా ఉంచుకోవాలంటే .. ఇవి పాటించండి



మానవుడికి సర్వేంద్రియాలు ప్రధానమే. ఇందులో ఏ ఒక్కటికి సమస్య ఎదురైనా నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలు పాటించాల్సిందే. ఎదుటివారు చెప్పేది సరిగా వినబడకుంటే అరే ' వీడు చెవుటోడు, చెవిటోడు ముందు శంఖం ఊదిన..

ఊదకున్న ఒకటే' అనే సూక్తులతో దొప్పి పొడవడం మనం వింటూనే ఉన్నాం

. అంతటి ప్రాధాన్యం గల చెవుల గురించి అందరూ తెలుసుకోవాల్సిందే. చెవులు సమస్యకు గురైతే చిన్నపాటి జాగ్రత్తలతో కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

చెవిలో ఏర్పడిన గులిమి మోతాదు కంటే మించి ఏర్పడడం వల్ల చెవి సమస్య ఉత్పన్నమవుతుంది. మీ చెవులను గులిమి దుమ్ము, చెత్త నుంచి రక్షిస్తుంది. దీంతో పాటుగా తలలోపల ఏదైన మరే సమస్య వచ్చినా చెవిలో గులిమి ఏర్పడడానికి అవకాశం కూడా ఉంది. చెవి సున్నితమైన భాగాలను పాడుచేయకుండా, భద్రతను దృష్టిలో ఉంచుకుని చెవులను శుభ్రం చేయడం అవసరం.

చెవులను శుభ్రం చేయడానికి ఇయర్ బడ్స్‌ను ఉపయోగించే సర్వసాధారణమైన సాధనం. కాని ఆ సాధనమే ఉత్తమమైన ఎంపిక కాకపోవచ్చని వైద్యుల సలహ. స్నానం చేసిన వెంటనే మీ చెవి వెలుపల దూదితో శుభ్రం చేస్తే మురికి ఉంటే తొలగిపోతుంది. చెవిలోపల ఇంకా మురికి ఉంటే బలవంతంగా దూదిని గాని, ఇయర్ బడ్స్‌ను ఉపయోగించ వద్దని ఈఎన్‌టీ వైద్యులు సూచిస్తున్నారు.

### గోరువెచ్చని ఉప్పు నీటితో..

చెవి నుంచి మురికిని తొలగించడానికి వెచ్చని నీటిలో ఉప్పు వేసి(%ఝెుతీఎ ఖుశ్రీ ఱవతీ%) కరిగిన తర్వాత, ఒక చెవిని పైకి వంచి అందులో ఉప్పునీరు తగినంత మోతాదులో వేయాలి. కొద్దిసేపటి తరువాత చెవిని క్రిందికి వంచి నీరు బయటకు వెళ్లనివ్వాలి. అనంతరం దూదితో చెవిని శుభ్రం చేసుకోవాలి.

### హైడ్రోజన్ పెరాక్సైడ్ తో అద్భుత ఫలితాలు

చెవిలో గులిమిని తొలగించడానికి హైడ్రోజన్ పెరాక్సైడ్ అద్భుతంగా పనిచేయడంలో ఎలాంటి సందేహం లేదు.

చెవుల లోపల నుంచి మొండి మురికిని సైతం తొలగించడానికి గొప్పగా పనిచేస్తుంది. పడుకుని మీ చెవిలో హైడ్రోజన్ పెరాక్సైడ్, సమాన మొత్తంలో నీటిని మిశ్రమం చేసి వేయండి. ఒకటి నుంచి రెండు నిమిషాల తర్వాత కూర్చుని ద్రావణాన్ని మీ చెవి దగ్గర ఉంచిన కాగితపు టవల్ లేదా గుడ్డలో వేయండి. ఇలా చేయడం వల్ల చెవులు శుభ్రంగా మారుతాయని నిపుణులు అంటున్నారు.




# ఆఫీసుల నుంచి పనిచేయాల్సిందే

## ఉద్యోగులకు టీసీఎస్ ఫైనల్ వార్నింగ్

దేశీ ఐటీ దిగ్గజం టీసీఎస్ తన ఉద్యోగులకు కార్యాలయ నుంచి పనిచేయాలని తుది హెచ్చరిక జారీ చేసింది. మరో త్రైమాసంలోగా నూతన విధానాన్ని ఉద్యోగులు విధిగా అనుసరించాలని స్పష్టం చేసింది.రిమోట్ వర్కింగ్‌ను సుదీర్ఘంగా కొనసాగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదురవుతాయని ఉద్యోగులను కంపెనీ హెచ్చరించింది.
మార్చి మాసాంతానికి కార్యాలయాల నుంచి పనిచేయక తప్పదని స్పష్టం చేసింది. ఉద్యోగులు ముఖాముఖి సంప్రదింపులతో కార్యాలయ వాతావరణంలో పనిచేస్తే మెరుగైన వ్యాపార ఫలితాలు చేకూరుతాయని టీసీఎస్ పలుమార్లు స్పష్టం చేసింది. టీసీఎస్ దశలవారీగా రిమోట్ వర్క్‌కు స్వస్తిపలికి మహమ్మారి ముందు రోజుల తరహాలో సాధారణ వర్క్ పాలసీ అమలయ్యేలా చర్యలు చేపడుతోంది.ఇక కరోనా మహమ్మారి నెమ్మదించినా పలు గ్లోబల్ కంపెనీలు హైబ్రిడ్ వర్క్ విధానాన్ని కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. నిర్దేశిత గడువులోగా ఉద్యోగులు విధిగా కార్యాలయాల నుంచి పనిచేయాలని, విరుద్ధంగా వ్యవహరించిన ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని టీసీఎస్ సీవోవో ఎన్‌జీ సుబ్రహ్మణ్యం తేల్చిచెప్పడంతో వర్క్ ఫ్రం ఆఫీస్ పట్ల కంపెనీ ఎంత పట్టుదలతో ఉందో వెల్లడవుతోంది.

# జాక్ పాట్ కొట్టేసిన మృణాల్..

## లిస్టులో క్రేజీ స్టార్స్!



సీతారామం . ఏ ముహూర్తాన ఈ సినిమా మొదలైందో తెలియదు కానీ, క్రియేట్ చేసిన ఇంపాక్ట్ మాత్రం నెక్స్ట్ లెవల్. ఒక తెలుగు సినిమాగా మొదలైన సీతారామం..

పాన్ ఇండియా లెవల్లో సత్తా చాటింది. ఏమాత్రం అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా.. రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమాలో నటించిన మృణాల్ ఠాకూర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ తెలుగులో చేసిన మొదటి సినిమా ఇదే కానీ, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది.

ఈ సినిమాలో ఆమె నటనకు ప్రశంసలతో పాటు అవార్డులు కూడా దక్కాయి. అంతలా ఆడియన్స్ ను మాయ చేసింది మృణాల్. ఈ సినిమా సక్సెస్ తో టాలీవుడ్ నుండి వరుస ఆఫర్స్దక్కించుకుంది. ఇటీవలే నానితో హాయ్ నాన్న చేసిన మృణాల్.. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో ఫ్యామిలీ స్టార్ సినిమా చేస్తోంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలే కాకుండా.. మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ కు ఓకే చెప్పేసిందట. ఆ లిస్టు కూడా పెద్దగానే ఉంది.వాటిలో ముందుగా తమిళ హీరో శివ కార్తికేయన్ తో చేస్తున్న సినిమా ఉంది. ఈ సినిమాకు ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా త్వరలోనే లాంఛనంగా మొదలుకానుంది. మరో తమిళ స్టార్ శింబుతో కూడా ఓ సినిమా చేస్తోంది మృణాల్. ఈ ప్రాజెక్టు కు సంబందించిన పూర్తి వివరాలు త్వరలోనే తెలియనున్నాయి. వీటితో పాటు మరో రెండు బాలీవుడ్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందంట ఈ బ్యూటీ. ఈ సినిమాలు గనుక హిట్ అయితే మరో పదేళ్లవరకు మృణాల్ కు తిరుగులేదు అనడంలో ఎలాంటి అతిశయం లేదు. మరి ఈ సినిమాలి మృణాల్ కు ఎలాంటి బూస్టప్ ను ఇస్తాయో చూడాలి.

## విడుదల తేదీని ఖరారు చేసిన OG




టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన తదుపరి సినిమాని యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకతంలో చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే.

ఈ యాక్షన్-అడ్వెంచర్ చిత్రానికి తాత్కాలికంగా %బా+% అనే టైటిల్ ని మూవీ మేకర్స్ పెట్టారు. అనౌన్స్‌మెంట్‌తోనే ఈ సినిమా సంచలనం సృష్టించింది. ఈ సినిమా సెప్టెంబర్ 27, 2024న థియేటర్స్ లో విడుదల కానుంది అని మూవీ మేకర్స్ అధికారకంగా ప్రకటించారు.



# ఈరోజు నేనిలా ఉన్నా అంటే నా ప్రాణ స్నేహితుడు చరణ్ వలనే..

ఇండస్ట్రీలో అందరికి స్నేహితులు ఉంటారు. కానీ, కొంతమందే ప్రాణ స్నేహితులుగా మారతారు. ముఖ్యంగా ఈ బెస్ట్ ఫ్రెండ్స్ లిస్ట్ లో శర్వానంద్-రామ్ చరణ్ మొదటి వరుసలో ఉంటారు.
వీరిద్దరూ చిన్నప్పటి నుంచి ఫ్రెండ్స్. ఇద్దరు కలిసి ఒకే స్కూల్ లో చదువుకున్నారు. వీరితో పాటు రానా.. అయితే రానా వీరికి సీనియర్ కావడంతో కొంతవరకు భయపడేవారని శర్వా ఎన్నోసార్లు చెప్పుకొచ్చాడు. ఇక చరణ్-శర్వా ల స్నేహం.. చిన్నతనం నుంచి పెరుగుతూ వచ్చింది. ఇండస్ట్రీలో ప్రాణ స్నేహితులు అంటే వీరి గురించే చెప్పుకోస్తారు. ఇక చరణ్ ఫ్రెండ్ స్ అంటే ప్రాణం ఇస్తాడు. శర్వాకు ఏది కావాలన్నా ముందు ఉండి చేస్తాడు. అలానే శర్వానంద్ పెళ్ళి కూడా చరణ్ తన చేతుల మీదనే చేయించాడు. తాజాగా చరణ్ గురించి శర్వానంద్.. ఉస్తాద్ షోలో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు. అతడి స్నేహం దొరకడం తన అదృష్టమని చెప్పుకొచ్చాడు. అలాంటి స్నేహితుడు దొరకడం తాను చేసుకున్న పుణ్యం అని చెప్పుకొచ్చాడు.

మంచు మనోజ్ హోస్ట్ చేస్తున్న ఉస్తాద్ షోలో శర్వానంద్ సందడి చేశాడు. చిన్నప్పటి నుంచి చరణ్, మనోజ్, శర్వానంద్ మంచి ఫ్రెండ్స్. ఇక వీరి చిన్నతనం తాలూకు జ్ఞాపకాలతో షో అంతా నిండిపోయింది. చరణ్ గురించి శర్వానంద్ మాట్లాడుతూ.. " చిరంజీవి గారు ఎంత గొప్పవారో, పక్కన వాళ్ళందరిని ఎలా చూసుకుంటారో.. సమె ఆ క్వాలిటీస్ , ఆ ప్రేమ ఇచ్చే విధానం కానీ, ఒక మనిషికి అవసరం వస్తే ఉండే విధానం కానీ, ఈరోజు నేనిలా ఉన్నా అంటే చరణ్ లాంటి ప్రాణ స్నేహితుడు ఉన్నాడు అని నేను గర్వంగా చెప్పుకోగలను. నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్తున్నాను చరణ్ లాంటి ఒక ఫ్రెండ్ నాకు దేవుడు ఇచ్చినందుకు" అంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.




# 'బడే మియాన్ చోటే మియాన్'

## BTS అవుట్

అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ ఒక మల్టీస్టారర్ మూవీ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి 'బడే మియాన్ చోటే మియాన్' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా మూవీ మేకర్స్ ఈ యాక్షన్ థ్రిల్లర్ యొక్క %దీూ% ని విడుదల చేసారు. ఈ చిత్రం 2024 ఈద్ సందర్భంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో సోనాక్షి సిన్హా, మానుషి చిల్లర్, అలయ ఎఫ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ మిశ్రా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని జాకీ భగ్నాని, వాసు భగ్నాని, దీప్శిఖా దేశ్‌ముఖ్ మరియు అలీ అబ్బాస్ జాఫర్ నిర్మిస్తున్నారు.

# రజినీనే ఓవర్ టేక్ చేసిన రవితేజ..

## ఊర మాస్ అంతే



ప్రతి శుక్రవారం బాక్సాఫీస్ వద్ద సందడి మాములుగా ఉండదు. స్టార్ హీరోల సినిమా అయినా చిన్న హీరోల సినిమా అయినా ప్రేక్షకులు శుక్రవారం సినిమా చూడకుండా మాత్రం ఉండరు.శుక్రవారం స్టార్ హీరోల సినిమాలు వస్తున్నాయి అంటే.. సోమవారం నుంచి ప్రమోషన్స్ తో సోషల్ మీడియా హీటెక్కిపోతూ ఉంటుంది. ఇక రేపు శుక్రవారం కూడా రెండు సినిమాలు రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. తెలుగులో మాస్ మహారాజా రవితేజ ఈగల్ అయితే.. తమిళ్ లో రజినీకాంత్ లాల్ సలాం. రెండు సినిమాలు రెండు భాషల్లో రిలీజ్ అవుతున్నాయి. అయితే నిజం చెప్పాలంటే.. రేపు ఈ రెండు సినిమాలు రిలీజ్ అవుతున్నాయన్న మాటే కానీ, కొంచెం కూడా బజ్ లేదు. కనీసం రవితేజ ఈగల్ రిలీజ్ అవుతుంది అన్న విషయమైనా తెలుసు కానీ, అసలు రజిని సినిమా రేపు రిలీజ్ అవుతుందన్న విషయమే సగం మంది ప్రేక్షకులకు తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది.

మాస్ మహారాజా రవితేజ ఈగల్.. సంక్రాంతికి రావాల్సి ఉండగా.. సోలో రిలీజ్ ఇస్తామని ఫిల్మ్ ఛాంబర్ మాట ఇవ్వడంతో వెనక్కి తగ్గాడు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఫిల్మ్ ఛాంబర్ ఫిబ్రవరి 9 న ఈగల్ కు ఇచ్చింది. ఇక డబ్బింగ్ సినిమాగా లాల్ సలాం రిలీజ్ అవుతుంది. ఎంత డబ్బింగ్ అన్నా కూడా రజిని సినిమా అంటే వుండే ఊపు, హైప్ ఏది ఈ సినిమాకు లేదు. మేకర్స్ సైతం తమిళ్ లో చేసినంత ప్రమోషన్స్ తెలుగులో చేయలేదు. ఇక బుకింగ్స్ లో రవితేజ.. రజిని ఓవర్ టేక్ చేశాడు. లాల్ సలాం కన్నా ఈగల్ ఎక్కువ బుకింగ్స్ ను సొంతం చేసుకుంది. ఇక రెండు సినిమాల గురించి మాట్లాడుకుంటే.. మునుపెన్నడూ చూడని ఊర మాస్ అవతార్ లో రవితేజ కనిపిస్తున్నాడు. ఈ సినిమాపై రవితేజ ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఇక లాల్ సలాం లో రజిని మొయిద్దీన్ భాయ్ గా కనిపించనున్నాడు. రజినీ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమాకు దర్శకత్వం రజిని కూతురు సౌందర్య కావడం విశేషం. మరి ఈ రెండు సినిమాలు ఎలాంటి విజయాన్ని అందుకుంటాయో చూడాలంటే రేపటివరకు ఆగాల్సిందే.